## క్రైస్తవ నాయకత్వం అనగా ఏమి?

నా మాటల్లో దాని భావం ఏమనగా, సజీవుడైన దేవుని మార్గమున ఉద్దేశపూర్వకంగా ఇతరులపై ప్రభావం చూపడం లేక ఇతరులను ప్రేరేపించడం. ఇతరులను ప్రభావితం చేయడమే నాయకత్వం కాని అనేకమైన సిద్ధాంతాలను అనుసరించడం కాదు, ఒక్కో సారి అది అనివార్యం కావచ్చు.

అపోస్తోలుడైన పౌలు ఫిలిప్పి సంఘమునకు వ్రాస్తూ "మరియు మీరు నా వలన ఏమి నేర్చుకుని అంగీకరించితిరో, నా యందున్నట్టుగా ఏవి వింటిరో, ఏవి చూచితిరో, అట్టి వాటిని చేయుడి" - ఫిలిప్పీయులకు 4:9

**క్రైస్తవ నాయకులు అనేక రకములు. వారు ఎలా ఉంటారు?**

చాలా మందికి క్రైస్తవ నాయకుడు అనగా ఒక బలహీనమైన మత గురువు తన కప్పులో టీ త్రాగుతూ బయట ప్రపంచంతో సంబంధం లేని ఒక హాస్య చిత్రం గుర్తుకు రావచ్చు. ఆ మత గురువు చాలా మంచి వ్యక్తే కాని బలహీనుడు. లేక, ఇంకొంతమందికి ఒకటే పద్ధతిని పాటిస్తూ తన పూర్తి బలాన్ని శక్తిని ఉపయోగిస్తూ పిడికిలితో బల్ల గుద్ది చెప్పే టీవీ మత ప్రచారకుడు. లేక, ఇంకా విచారకరంగా, ఆ మత గురువు ఇతరులను తన కొరకు వాడుకునేవాడు. ఉదాహరనకు ఈ మధ్య వచ్చిన చిన్న పిల్లలను దుర్వినియోగం చేసిన మత గురువు వార్త.

నిజమైన నాయకుడు పైన చెప్పబడిన ఎటువంటి చిత్రంలోనూ ఇమడరు. క్రైస్తవ నాయకత్వం రకరకాల ఆకారాలలో లేక రూపాలలో వస్తుంది. ఉదాహరణకి: ప్రతి క్రైస్తవ తల్లిదండ్రులు వారి బిడ్డలకు వారు సంరక్షకులు కనుక వారిని నాయకులు అనవచ్చు. క్రైస్తవ  నాయకత్వం లోతుగా అర్థం చేసుకోవటానికి తల్లితండ్రులు చాలా మంచి ఉదాహరణ.

ప్రేమించే తల్లితండ్రులు వారి పిల్లల యొక్క ఎదుగుదల కోసం అవసరమైనవి సరైన దశల్లో అందచేస్తువుంటారు. ఉత్తమమైన తల్లితండ్రులు వారి పిల్లలకు ఒక మంచి మాదిరికరం అయిన పాత్రగా వుంటారు. తమ పిల్లలను కనిపించని ప్రమాదాలనుండి కాపాడుతూ, మంచి భవిష్యతు కోసం సిద్ద పరుస్తూ వుంటారు.

తల్లితండ్రుల యొక్క  నాయకత్వపు మాదిరిని విశాలం అయిన భావంతో క్రైస్తవ నాయకత్వానికి అలవారుచుకుందాం. ప్రతి క్రైస్తవుడు నాయకత్వపు సామర్ధ్యం కలవాడు.  ఉదాహరణకి: కొత్తగా విస్వాసంలోనికి వచ్చిన క్రైస్తవులపై మరియు అవిస్వసులపై ప్రభావం చూపడం. నిజానికి, క్రైస్తవ జ్ఞానం ఇతరులకు పంచడం. మంచి మాదిరికరమైన పాత్రగా వుండటం, కనిపించని ప్రమాదాలనుండి ఇతర విస్వాసులను కాపాడటం, వారిని భవిష్యతు కొరకు సిధపరచడం, ముఖ్యంగా నిత్యజీవం కొరకు మరియు వారికి ఇవ్వబడిన పిలుపులో ఎదుగుదలకు సహాయపడటం, ఇవన్ని క్రైస్తవ నాయకత్వపు లక్షణాలు. కనుక క్రైస్తవ  నాయకత్వానికి స్వాగతం.

ఏ రకమైన  క్రైస్తవ  నాయకత్వాన్ని మన పాత్యంసం లో పరిగణలోనికి తీసుకుంటున్నాం. ఈ  పాత్యంసం లో రకరకాల స్థాయిల్లో నాయకత్వాన్ని గురించి చూడబోతున్నాం. ముఖ్యముగా జన సమూహానికి మరియు ఒకరికొకరికి నాయకులుగా వుండటం. గేట్వే సంఘం కోణం నుండి చూస్తే షైన్ నాయకులు కవొచు (చిన్న పిల్లల పరిచర్య), లేక, గ్రోథ్ గ్రూప్ (వారం మధ్యలో జరిగే కూటములు), లేక, ఒక ప్రత్యేకమైన పరిచార్యకు నాయకులు కవొచు (ఉదాహరణకి: అప్పు బాధల్లో ఉన్నవారికి సలహాలు ఇచ్చే పరిచర్య), లేక ఫుడ్ బ్యాంకు, లేక, ఏదో ఒక పరిచర్య, ఇతర సేవ విభాగం, లేక సంఘ సమాజాన్ని / సమాజాల్ని పర్యవేక్షించే క్రైస్తవ నాయకత్వం కావచ్చు ఉదాహరణకి సంఘ కాపరి. పెద్ద లేక సంఘ కూడిక తరువాత మిగతా సమయాల్లో వారిని కలుసుకోవటం, మాట్లాడటం కూడా క్రైస్తవ నాయకత్వం కావచ్చు.

సంఘములో నాయకత్వపు అవసరత కలిగిన పలు విభాగాల్లో కొన్ని ప్రత్యేకమైన పాత్రలను మనస్సులో పెట్టుకొని, ఈ క్రైస్తవ నాయకత్వం అనే పాత్యంసం ఏర్పాటు చేసుకోవటం జరిగింది.

అయితే ఈ పాత్యంసంలో చెప్పబడిన అభిప్రాయాలూ (లేక సూత్రాలు) పని చేసే స్థలంలో క్రైస్తవ నాయకత్వపు బాధ్యతలు నెరవేర్చుకోవడానికి, లేక, ఇంట్లో, లేక, సంఘం బయట ఏదైనా సంస్థకు సంబంధించి కూడా ఉపయోగించుకోవచ్చు. అది ఒక చిన్న పనిలోనైన కావచ్చు.

నేను Barnsley ఫుట్బాల్ క్లబ్ లో ఆటలు జరిగే రోజుల్లో ఒక మామూలు నిర్వాహకుడిని. ఎప్పటికప్పుడు కొత్త నిర్వాహకులు కనిపించేవారు. ఒకటి లేక రెండు ఆటలు తరువాత వారు బాగా అనుభవం వున్నా నిర్వాహకులతో జతకట్టేవారు.వాస్తవంగా వారికి నాయకత్వపు నైపుణ్యాలు ఏమి లేవు. కాని సరిపడునంత జ్ఞానం వుండేది.వీరు కొత్తగా వచ్చిన నిర్వాహకుల్ని ఎలాగ ఈ పనులు అనుకున్నట్టు చేపట్టాలో ప్రభావం చూపడానికి చొరవ తీసుకునేవాళ్ళు.

ఈ పాత్యంసం దేని గురించి ఏర్పాటు చేయబడిందో మీరు గమనించి వుంటారు. మూడు రకములైన స్థాయిల్లో ఈ సంఘ నాయకత్వం వున్నది.

1. చిన్న సమూహం: ఇది వారం మధ్యలో ఆత్మీయ ఎదుగుదలకు జరిగే గ్రౌథ్ గ్రూప్ లేక సైన్ గ్రూప్

2. ప్రాంతీయ నాయకత్వం: వీరు వారం మధ్యలో జరిగే గ్రౌథ్ గ్రూప్ సమన్వయము చేయడం లేక సామూహిక నాయకులకు స్ఫూర్తిని ఇవ్వటం లేక సైన్ గ్రూప్ పరిచర్యను సమన్వయపరచడం మరియు ఒకొక్క సైన్ నాయకులను ప్రోత్సహపరచటం మరియు పర్యవేక్షించటం చేస్తారు.

3. ముఖ్య నాయకత్వం: ఇది సాధారణంగా ఒక్క వ్యక్తి కి సంబంధించినది. ఆ వ్యక్తి సంఘ కాపరి.వీరు ప్రతీ చిన్న కూటములలో లేక ప్రతీ వివరాలలో పాలుపంచుకోలేరు కానీ సంఘంలో వున్నా ప్రతి సంఘనాయకులను పర్యవేక్షిస్తూ వుంటారు.

ఎక్కువమంది నాయకులు చాలా సులభముగా మొదటి స్థాయి బాధ్యతలు చేయగలరు. కొంతమంది మరి ఎక్కువ అనుభవం, వారములు మరియు నైపుణ్యాలు పొందుతూ ఇతర స్థాయిల్లోకి ఎదుగుతారు. నాయకత్వం (పాత్ర) ఏ స్థాయిలో ఉన్నప్పటికీ. అది సహజంగా అలవడింది అయిన మరియు పరిశుద్ధ ఆత్మ దేవుని సహాయంతో దీవింపబడినది అయిన లేక దేవునిచే బహుమతిగా ఇవ్వబడింది అయినప్పటికీ, ఏదైనా, అది దేవుని వరము కనుక ఈ ఒక్కరు అతిశయించకూడదు (2 కోరిందీయులకు 4:7). కనుక నాయకత్వం పలు రకములే కాకా పలు స్థాయిల్లో కూడా ఉంటుందని గమనించాలి.దేవుని సంఘములో, ప్రతిఒక్క నాయకత్వపు పాత్ర చాలా ప్రాముఖ్యమైనది. ఎందుకనగా అన్ని పాత్రలు సమకూడి క్రీస్తు శరీరంగా ఆకారం చెందుతుంది (1 కోరిందీయులకు 12 చూడండి ). క్రీస్తు సంఘం సజీవుడైన దేవుని మార్గాల ద్వార అనేకులను ప్రభావితం చేస్తుంది.

ఆశక్తికరంగా ఇంతకుముందు మనం తల్లితండ్రుల పాత్ర నాయకత్వానికి ఒక ఉదాహరణగా నేర్చుకున్నాం, అదే విధంగా తల్లితండ్రుల నాయకత్వం, క్రైస్తవ నాయకత్వం ఒకదానినొకటి పోలి వున్నట్లు నూతన నిభందనలో చెప్పబడింది (1 తిమోతి 3:4). ఒకవేళ తల్లితండ్రులు వారి కుటుంబమునే సరిగ్గా నడిపించుకోలేకపోతే దేవుని ప్రజలను ఎలా నడిపించగలరు? క్రైస్తవ నాయకులకు నిర్దోషమైన పిల్లలు వుండాలని కాదుగాని, ఏదైనా తప్పు జరిగినప్పుడు ఆ పరిస్థితిని ఎలా వ్యవహరించారు అనేది ముఖ్యం.

అలానే, సంఘంలో ఏ స్థాయిలోనైన సమస్యలు వస్తాయి. అప్పుడు ఒక క్రైస్తవ నాయకుడుగా ఎలా స్పందిస్తారో అనేది ముఖ్యం. నాయకత్వం అంటేనే సమస్యలను వ్యవహరించడం.

అన్నిటికంటే ముఖ్యంగా జీవితాలను మార్చే శక్తి కలిగిన ఏసుక్రీస్తుప్రభువు యొక్క సువార్తను ప్రకటించే సంఘములో మంచి క్రైస్తవ నాయకత్వం చాలా ప్రాముఖ్యమైంది. తరచుగా సంఘము నాయకత్వాన్ని ప్రతిబంబిస్తుంది. పిల్లలు బాహ్య ప్రపంచానికి తల్లితండ్రుల యొక్క మంచి లేక చెడు పెంపకాన్ని ప్రతిబంబిస్తారు.అన్నిసార్లు అలా కాకపోయినా, సహజంగా అలానే జరుగుతుంది.అదేవిధంగా సంఘము నాయకత్వాన్ని ప్రతిబంబిస్తుంది కనుక మంచి నాయకత్వం ఉన్నసంఘాలు అభివృది చెందుతుంది.

**క్రైస్తవ నాయకత్వం పొందుకున్నది మరియు సంతరించుకున్నది**: బాధ్యతతో ఉన్న క్రైస్తవ నాయకులు వారి పాత్ర నెరవేర్చడానికి తగిన జ్ఞానం సంపాదించడం లేక త్వరగా నేర్చుకొనే లక్షణం కలిగివుంటారు. ఉదాహారణకి: గ్రోథ్ గ్రూప్ నాయకునికి తన సమూహాన్ని సంతృప్తికరంగా నడిపించుటకు పరిశుద్ధ గ్రంధం గురిచి తగినంత ప్రాధమిక జ్ఞానం వుండాలి. మరియు ఏదైనా తప్పు చెప్పబడుతున్నపుడు దాన్ని గుర్తించగలగాలి. ఆ వ్యక్తి అవసరమైన నైపుణ్యతను అనేక మార్గాలద్వారా నేర్చుకోవచు. ఉదాహారణకి: Bible అకాడమీ లో శిక్షణ.

పరిశుద్ధ గ్రంధం గురించిన జ్ఞానం మాత్రమే కాక, ఒక స్థాయి ప్రతిభ వుండటం కూడా అవసరం. ఆ వ్యక్తి గ్రోథ్ గ్రూప్ లో ఇతరులతో సంభాషించడానికి, వివరించటానికి సహజమైన సామర్ధ్యం వుండాలి. గమనించండి జ్ఞానం అనేది సంపాదిస్తే వచ్చేది. ఒక ప్రత్యేకమైన నాయకత్వపు పాత్రను చూసి, దానిగురించి తెలుసుకుని,దానికి సరిపడిన అవసరమైన నైపుణ్యాలను శిక్షణ ద్వార నేర్చుకోవచ్చు. ఇంకొక ఉదాహరణ: స్థానికమైన సంఘులకోసం పిల్లలు మరియు యువ సమూహాన్ని ఉద్దేశించి ప్రాంతీయ శిక్షణ అందజేస్తున్నారు. కొంతమంది గేట్వే షైన్ నాయకులు దానికి హాజరవుతున్నారు.

జ్ఞానం సంపాదించేది, సహజమైన ప్రతిభ వారసత్వంగా వచ్చేది. కాని సహజంగా ఉన్న సామర్ధ్యాలు జాగ్రతగా పోషించుకునే అవసరం ఎంతైనా వుంది.ఆ సామర్ధ్యాలు కేవలం నీ వ్యక్తిగతమైనవి.కనుక నువ్వు,నీ సహజమైన సామర్ధ్యాలు, సంపాదించిన జ్ఞానంతో లేక నైపున్యంతోకలిపి క్రైస్తవ నాయకత్వపు పాత్రలో సరిగ్గా సరిపోతావు.

ఏ నాయకులు అభివృద్ది చెందుతూ, సమర్ధవంతంగా కొనసాగుతూ వుంటారో, అలాంటి వారు జీవితాంతం అభ్యసిస్తూనే వుంటారు. అభ్యసించడం నీవు ఎప్పుడు ఆపలేవు. కొంతమంది చదవడానికి చాలా ప్రయాస పడతారు, మరికొంతమంది త్వరత్వరగా చదివేస్తారు. ఎందుకంటే చదవటం వారికి ఇష్టం కనుక. సాధారణమైన అభిప్రాయం ఏంటంటే, నాయకులు తరుచు చాలా పనుల్లో నిమగ్నమై వుంటారు కనుక చదవడానికి సమయం దొరకదు అని. ఉన్నతమైన నాయకులు నిరంతరం చదువుతూనే, నేర్చుకుంటూనే వుంటారు. లౌకికమైన నాయకుల చరిత్ర నేను చదివినపుడు, నిరంతరం వారు చదివేవారుగా వున్నారు. ఫుట్బాల్ నిర్వాహకులు కూడా నిరంతం అభ్యసించే వారుగా వున్నారు. ప్రధాన మంత్రులు కూడా అలానే వుంటారు. అపోస్తులుడైన పాల్ ప్రపంచంలోనే ఉన్నతమైన క్రైస్తవ నాయకుడు. ఆయనకు ఏది నేర్చుకునే అవసరమే లేదు అని మనం అనుకోవచు. కాని తన జీవిత ఆఖరి దశల్లో తిమోతి కి ఈ విధంగా వ్రాసెను " ముఖ్యముగా చర్మపు కాగితములను తీసుకొని రమ్ము" 2 తిమోతి 4:13. అంత గొప్ప అపోస్తులుడైన పాల్ కే తన జీవిత ఆఖరి దశ వరుకు నేర్చుకునే అవసరం వున్నపుడు, మనకి ఇంకెంత ఎక్కువ అవసరం వుంది. ఏదైనా నేర్చుకోవడానికి అనేకమైన మార్గములు కలవు. కాని చదవటం అనేది చాలా ఫలభరితమైనదిగా రుజువు చేయబడింది. (అవి సరైన పుస్తకాలు అని భావిస్తున్నాను). చదవటం ద్వార ఆలోచనలో తెలివి, జ్ఞానంలో అభివృద్ది కలుగుతుంది.

**క్రైస్తవ నాయకత్వంలో వివిధ అంశములు:**

ఏ రకమైన నాయకత్వాన్ని ఎంచుకోవాలో అర్ధం కావట్లేదు అని నువ్వు ఆలోచిస్తున్నవేమో. ఇంకో 3 మరియు 4 వారాల్లో " దేవుని పిలుపును గుర్తించటం" నీవు మొదలుపెదతావు. దాని వల్ల నీవు జీవితంలో ఏమి చేస్తున్నావో అదే దేవుని యొక్క పిలుపుగా నీకు నిర్ధారణ కలుగవచ్చు, లేక, నూతనమైన అవకాశాలకు దారి ఏర్పడవచ్చు అని నేను నమ్ముతున్నాను.

క్రైస్తవ నాయకత్వానికి పిలుపు అనేది చాలా ప్రాముఖ్యమైనది."దేవుడు నిన్ను పిలిస్తే, నిన్ను సిద్ధపరుస్తాడు " అనేది నాకెంతో ఇష్టమైన ప్రకటన. ఇంకో మాటల్లో చెప్పాలంటే, దేవుడు క్రైస్తవ నాయకత్వంలో ఏదైనా ప్రత్యేకమైన పాత్రకు నిన్ను పిలిస్తే, ఆ పాత్రకు నిన్ను సిద్ధపరిచి వుంటాడు. క్రైస్తవ నాయకత్వం చేయుటకు దేవుని యొక్క పిలుపు మాత్రమే కాదు, ఆ వ్యక్తి యొక్క గుణం కూడా చాలా ప్రాముఖ్యమైనది. దేవుని యొక్క గుణాలు లేకుండా క్రైస్తవ నాయకుడుగా వుండటం అనేది చాలా

విచారకరం. ఈ విషయం ఎంతో కీలకమైనది కనుక రెండు వారాలు అనగా 5,6 వారాలు దీనికోసం కేటాయించాను.

ఎక్కడికి వెళ్తున్నావో, ఏ మార్గంలో వెళ్తున్నావో తెలుసుకోవటం క్రైస్తవ నాయకుల మరొక ముఖ్య లక్షణం. అదే దృష్టి ని కలిగి వుండటం అంటే. దృష్టి లేకపోతే చాలా విచారకరం. అది ఎలాగంటే చాలా మంది జనాలు ఉన్న బస్సు ను నడిపే డ్రైవర్ లేక సారధి ఆ జన సమూహాన్ని వారి గమ్యాలకు చేర్చాలి. ఎవ్వరికి వారి గమ్యాలు తెలీకపోతే చాలా విపత్కర పరిస్థితులు ఎదుర్కొంటారు. ఒకవేళ నడిపే డ్రైవర్ గమ్యానికి చేర్చే మార్గం తెలీకపోతే అది ఇంకా ప్రమాదకరం. గమ్యానికి చేర్చే క్రైస్తవ నాయకునికి మార్గం తెలీకపోవటం కూడా అలానే వుంటుంది. గమ్యానికి చేరడానికి వాస్తవిక దృష్టి మరియు ఆలోచన అవసరం. నాయకులు వారిని వారే చైతన్యపరుచుకోవటం చాలా ప్రాముఖ్యం. లేకపోతే గమ్యం చేరటం సంకటమైన పోరాటం అవుతుంది. చైతన్యం లేక ప్రేరేపణ పొందటానికి దృష్టి అనేది చాలా సహాయపడుతుంది. దానిగురించి 7 మరియు 8 వారాలలో నేర్చుకుందాం.

మనం తెలుసుకోవాల్సిన మరో ప్రాముఖ్యమైన విషయం ఏంటంటే క్రైస్తవ నాయకత్వం ఒంటరి పోరాటం కాదు. ఒక జట్టులో భాగంగా ఉండటమే దీని ముఖ్య ఉద్దేశం. ఇదే పరిశుద్ధ గ్రంథం యొక్క ఉద్దేశం కూడా. జట్టుతో సంబంధంలేకుండా  ఒంటరిగా చేసే నాయకత్వం అనేది చాలా విచరకరమైనధి. భాద్యతను (దృష్టి) నెరవేర్చుకోడానికి కీలకం జట్టుని సిద్ధపరచడం. దీనిగురించి 9 మరియు 10 వారాలలో చూద్దాం.

చెప్పబడినవాన్ని కూడా  రాత్రికిరాత్రే జరిగేవి కాదు. చాలా సమయం, నిజానికి చాలా సంవత్సరములు శోధింపబడ్డాక జరుగుతుంది. దేవుని దృష్టిలో నిరంతరం నీలో పని జరుగుతూనే వుంది. దీని ఉద్దేశం ఏంటంటే క్రైస్తవ నాయకత్వం  రాత్రికిరాత్రే వచ్చేది కాదుగాని పట్టుదలతో ముందుకు కొనసాగుతూ వునప్పుడే దాన్ని పొందుకుంటావు. ఒక క్రైస్తవ నాయకునిగా నీవు ఎలాంటి వ్యక్తిగా వుండాలని దేవుడు ఆశిస్తున్నాడో, అవన్నీ నీలో సమకూడటానికి ఇంకా ప్రాముఖ్యమైన అంశములు వున్నాయి. వాటిల్లో 'సంభాషణ యొక్క ప్రాముఖ్యత', 'ప్రాధాన్యతలు అర్ధం చేసుకోవటం', ' కల్లోల సమయాలలో ముందుకు సాగటం' , 'నూతనంగా నిలిచివుండటం', 'మరికొంచెం ముందుకి వెళ్ళటం', 'బాధ్యతలు ఇతరులకు అప్పగించడం', మరియు 'బాధకాలను పరిగణలోనికి తీసుకోవడం' వంటివి వున్నాయి.

ఒకదాన్ని గురించి ఆలోచన చేద్దాం - 'క్రైస్తవ నాయకత్వానికి నిజమైన పరీక్ష ఎక్కడ మొదలుపెట్టావు అనేది కాదు గాని ఎక్కడ ముగించావు అనేదే.

**ఇది సహజంగా ప్రకటించేదే, కాని సులువుగా నిర్లక్ష్యం చేసేది - క్రైస్తవ నాయకత్వపు మూల సిద్ధాంతాలు :**

క్రైస్తవ నాయకత్వానికి కొన్ని ఖచితమైన మూల సిద్ధాంతాలు వున్నాయి. ఆ మూల సిద్ధాంతాలు ఇతర క్రైస్తవులలో లేక నీలో వున్నాయో లేదో గుర్తించాల్సిన అవసరం ఎంతైనా వుంది. ఒకవేళ లేకపోతే మన పరిస్థితి అర్థం చేసుకొని సరిచేసుకోవచ్చు. ప్రతీ క్రైస్తవ నాయకునికి యేసు క్రీస్తు ప్రభువు చే వారి పాపములు క్షమింపబడ్డాయని, నరకం నుండి రక్షింపబడి పరలోకానికి చేరుతారని తెలుసు. ఈ నమ్మిక ప్రతీ నాయకునికి సరిపడే అంత భద్రత కలిగిస్తుంది.

మీరు విశ్వాసముద్వారా కృపచేతనే రక్షింపబడియున్నారు; ఇది మీవలన కలిగినది కాదు, దేవుని వరమే. అది క్రియలవలన కలిగినదికాదు గనుక ఎవడును అతిశయపడ వీలులేదు. మరియు వాటియందు మనము నడుచుకొనవలెనని దేవుడు ముందుగా సిద్ధపరచిన సత్క్రియలు చేయుటకై, మనము క్రీస్తుయేసునందు సృష్టింపబడినవారమై ఆయన చేసిన పనియైయున్నాము. - ఎఫెసీయులకు 2:8-10

కాబట్టి, ఒక నాయకుడుగా వుండటం వల్ల నీకు రక్షణ కలుగదు కాని అది శిష్యరికంలో ఒక భాగం. దేవుని కృప, దయలకు నీ స్పందన ఒక క్రైస్తవ నాయకునిగా పనిచేయడం. ఒక నాయకుడు, త్రియేక దేవునితో నిజమైన మరియు సజీవమైన సంబంధాన్ని కలిగివుంటాడు. నాయకునికి తనకు ఒక రూపాన్ని ఇచ్చిన దేవుడు తండ్రిగా తెలుసు (కీర్తనలు 139), తనని దేవునికి మహిమ తేవడం కోసం రక్షించుకొన్న దేవుడు కుమారునిగా తెలుసు, మరియు తనను శక్తితో నింపే దేవునిగా పరిశుద్ధాత్మ దేవుడు తెలుసు (అపోస్తులుల కార్యములు 6:5).

ఇంకా, క్రైస్తవ నాయకుడు పరిశుద్ధ గ్రంధం లో ఉన్న తండ్రి, కుమారా, పరిశుదాత్మ ప్రేరేపణ చే వ్రాయబడిన దేవుని వాక్యమునకు లోబడి ఉండును.

దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడి యుండునట్లు దైవావేశమువలన కలిగిన ప్రతిలేఖనము ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పు దిద్దుటకును, నీతియందు శిక్షచేయుటకును ప్రయోజనకరమై యున్నది. - 2 తిమోతికి 3:16-17

నిజానికి ప్రతి క్రైస్తవ నాయకుడు, దేవుడు తనతో వ్యక్తిగతంగా మాట్లాడేరని, మాట్లాడుతున్నారు అని సాక్ష్యం చెప్పగలరు. మొదటిగా దేవుని వాక్యం ద్వార, రెండోదిగా దేవుని వాక్యానుసారంగా ఉన్న ఇతర

విధానాల ద్వార (దేవుని వాక్యం ద్వార హృదయం పై మరియు మనస్సుపై చెరుగని ముద్రవలె, లేక ఒక ప్రవచనం ద్వార, లేక ఒక కల ద్వార, లేక ఎవరైనా సాక్ష్యం ద్వార, లేక ఒక ప్రత్యేకమైన సంఘటన ద్వార)

దేవుని రక్షణ తెలీక మరియు ప్రతీరోజు దేవుని కృప ద్వార ఉదాహరణ: ప్రార్ధన, పరిశుద్ధ గ్రంధం చదవటం, మరియు ఇతర విశ్వాసులను కలుసుకోవడం, దేవునితో నడిచే అనుభవం లేని నాయకులకు తొందరగా కాని తర్వాత కాని అభద్రతా భావం మొదలవుతుంది. ఇంకో మాటల్లో చెప్పాలంటే వీరికి పైనుంచి కాక మరి ఎక్కడ నుంచి గుర్తింపు, విలువ వస్తుంది, ఎక్కడ నుండి  ధృవీకరణ పొందుతారు? తండ్రిని తెలుసుకొనుట, కుమారుని చేత రక్షింపబడుట, పరిశుద్ధాత్మ చేత నింపబడుట, మాత్రమే నీకు ప్రాధమిక గుర్తింపు, విలువ మరియు ధృవీకరణను ఇస్తాయి. సంఘంలో మనం అభద్రతా భావం తో పని చేస్తే, అప్పుడు 'మన అభద్రతా భావం అనేకమైన విధానాలలో వ్యక్తం అవుతుంది'. తరుచు అలంటి క్రైస్తవ నాయకులు వారి గుర్తింపు మరియు ధృవీకరణ పొందటానికి ఇతర మనుష్యులను లేక పరిచర్యను ప్రాధమిక మూలంగా చూస్తారు.

అజిత్ ఫెర్నాండో ఈ విధంగా వ్రాస్తున్నారు " ఎవరైనా క్రీస్తులో ఉన్నవారికి ఉన్నతమైన స్థానం కలదు అని గ్రహింపు కలిగిన వారు, వాళ్ళని వాళ్ళు హెచ్చించుకొనకోడదు లేదా పక్కవారికంటే మేము చాలా అత్యద్దికులం అని గర్వించకుడదు లేదా మన తోటివారిని చిన్న చూపు చుడకోడదు, చుట్టూ ఉన్న జనాలు నన్ను గౌరవించట్లెదు అన్న భయాన్ని కలిగి ఉండనక్కరలేదు. ఎందుకంటే మన యొక్క గుర్తింపు అనేది దేవుని ద్వార పరలోక రాజ్యం లో మనకి ఇవ్వబడింది.

**ముగింపు**: నిజమైన క్రైస్తవ నాయకత్వం అహంభావం కోసం, లేక, అధికారం చూపించడానికి, లేక, ఇతరులతో సంబంధం లేని వ్యక్తిగత ఆశయాలు నెరవేర్చుకునే స్వీయ కేంద్రీ కృతమైన ప్రయాణం కాదు. నిజమైన క్రైస్తవ నాయకత్వం మానసిక ఒత్తిడి తో మార్పు తెచ్చే ప్రయత్నం లేక తారుమారు చేయు విధానం కాదు గాని ప్రధానం గా ఇతరులకు సేవ చేయడం మాత్రమే. అది ఇతరులను దేవుని మార్గాలచే ప్రభావితం చేయడం, ముఖ్యముగా దేవుని పిలుపునకు తగిన విధంగా జీవిస్తూ, క్రీస్తుకు ప్రధాన స్థానం కలిగిన మార్గంలో నడుస్తూ, నీ జీవిత వుద్దేస్యమును తెలుసుకొని, ఇతరులను నీతో పాటు నడపటం...ఇంకా చాలా వుంది. కాని అది రెండవ భాగములో చూద్దాం.

అపోస్తులుడైన పాల్ తనకంటే చిన్నవాడైన తిమోతి కి ఎంతో ప్రభావంతో వ్రాసిన ఉత్తరం లో ఆఖరి మాటలు ఈ విధంగా వున్నాయి “క్రీస్తుయేసునందుంచవలసిన విశ్వాస ప్రేమలు కలిగినవాడవై, నీవు నావలన వినిన హితవాక్య ప్రమాణమును గైకొనుము..” 2 తిమోతికి 1:13.